# పఠనము - 3

## నేను ఇపుడు దేవుని మార్గములో వెళ్ళుచున్నాను.

### యేసును వెంబడించుట

ప్రతీ నిజమైన క్రైస్తవుడు యేసు యొక్క శిష్యుడే. దీని అర్ధమేమనగా వారు యేసును వెంబడించుచూ, వారి జీవితములలో ఏమైనను వారు యేసును ముందుంచుటయే. వారి జీవితములలో యేసుచూపిన మార్గములను అనుసరించి జీవించుటే

> "ఆయన ఏలాగు నడుచుకొనెనో ఆలాగుననే తాను‌ను నడుచుకొనబద్ధుడై యున్నాడు" (1 యోహాను 2:6)

నీవు దేవుడు ఎవరు అని జీవించుచున్న కాలని, అనుమానములు, కష్టలు, తారుమారులు, తేడాలు, ప్రశ్నలు ఏమీ ఉండవు. అవి మాయమైపోవును. అయినను కొనన్ని సమస్యలు మిగిలిన, అవి దేవుని ఆధీనములో సమస్తలు పరిష్కరింపబడునని నమ్మి, సంతోష సమాధానముతో ఉందువు.

### దేవునిని ముందుంచుట

> "కాబట్టి మీరు ఆయన రాజ్యమును నీతిని మొదటి వెదకుడి; అప్పుడువన్నియు మీకనుగ్రహింపబడును". (మత్తయి 6:33)

దేవునిని మనము వెంబడించుచున్నాము గనుక దేవుడు మనకు కొన్ని బాధ్యతలు, తరుణములు ఇచ్చినను, కొన్ని బాధ్యతలు కూడా ఇవ్వబడినవి. దేవుడు మనకు చేయుచున్న కార్యక్రములకు ఆయనకు వందనములు చెల్లించుచూ, విధేయత చూపవలెనని ఆయన కోరుచున్నాడు. క్రీస్తుతో నడుచుచున్న కొలది, క్రైస్తవుడుగా ఎదుగుచున్న కొలది, దేవుని చిత్తమునకు విధేయత చూపవలెను. మనము స్వంతముగా జీవించుట కంటే దేవునియందు మన నమ్మిక మొదటిగా ఉండవలెను.

"మరియు ఆయన అందరితో ఇట్లనెను, ఎవరైనను నన్ను వెంబడింప కోరిన

యెడల తన్నుతాను ఉపేక్షించుకొని, ప్రతీదినము తన సిలువను ఎత్తుకొని నన్నువెంబడింపవలెను. తన ప్రాణమును రక్షించుకొన గోరువారు దానిని పోగొట్టుకొనును, నా నిమిత్తము తన ప్రాణమును పోగొట్టుకొనువాడు దానిని రక్షించుకొనును". (లుకా 9:23,24)

యేసును వెంబడించుటలో మనకు ఎన్నో కష్టములు, ఇబ్బందులు రావచ్చును, కాని యేసునందు విశ్రాంతి కలుగును (మత్తయి 11:28 – 30 వరకు చదువుము). నీ జీవితములో ఆయన చిత్తమును, ఆయన పనిని, యేసును ముందుంచిన యెడల, దేవుని ప్రేమను ఆయన జాగ్రత్తను నీవు సంపూర్ణముగా అనుభవించుదువు. అయితే నీ అను దినఅవు నరతలు ఆయున దయుచేయుునని నమ్మవలెను. (మత్తయి 6:25–34)

"నన్ను (నిన్ను) బలపరచువాని యందే (యేసు) నేను (నీవు) సమస్తమును చేయగలవు". (ఫిలిప్పీ 4:13).

అను దినము ఆయనకు మన జీవితములను విధేయత చూపు చుండవలెను. జీవితములోనున్న పరిస్థితులు ప్రపంచములోనున్న పరిస్థితులు కంటే మహాగొప్పవి. కాని యేసు చెప్పిన వాటినన్నింటిని నీవు చేయుచ్చు యెడల ఆయన ధైర్యపరచి, మనకు కావలసిన అవుసరతలు దయచేయును.

## దేవుని మార్గములు ఆనందమును మరియు నెరవేర్చుటను కలిగించును.

"జీవమార్గమును నీవు నాకు తెలియజేసెదవు. నీ సన్నిధిని సంపూర్ణ సంతోషము కలదు. నీ కుడిచేతిలో నిత్యము సుఖములు కలవు. (కీర్తనలు 16:11)

ఒక క్రైస్తవుడుగా, నీవు పొందుచున్న కార్యములు బలహీనముగా ఉన్నువా, కాని నీవు పొందబోవు ఆనందము చిరకాలముండు ఆనందమును పొందుదువు. ఎందుకంటే క్రైస్తవులు దేవుని సంతోష పర్చు జీవితమును జీవించుదురు. అయితే పాపజీవితము నిన్నుత నాశనము చేయును, కాని దేవుని సంతోషములు నిన్ను చిరకాలము మేలు కలిగించును.

## దేవుడు ఏది మంచి మార్గమో ఆ మార్గమును చూపించును.

క్రైస్తవుడవుగా నీవు ఏ నిర్ణయములు తీసుకోవాలని ఆలోచింతువో, వాటిని నీ స్వంత నిర్ణయము తీసుకొనక, పరిశుద్ధాత్మని నడిపింపును తీసుకొనుము. మరియు బైబిలు (దేవుని వాక్యము)ను చదువున కొలది, వాక్యముచే అనుభూతిచెందుము. నీవు ఏమి చేయవలెనని అర్ధము కానపుడు, ఆ స్థితిలో యేసు ఏమిచేసెను? అని ప్రశ్నించుకొనుటలో మంచి అభిప్రాయములు వచ్చును. దేవుడిచ్చిన ఆయన స్సాక్షి నిన్ను ఇబ్బంది పెట్టుచున్నపుడు, ఆ పనిని చేయవద్దని చెబితే, ఆ పనిని చేయకుము. దేవుడే నిన్ను నడిపించనీయుము మరియు నీ హృదయములో శాంతి వర్తింపనీయుడు. (కొలస్సీ 3:15)

> "నీ స్వబుద్ధిని ఆధారము చేసికొనక, నీ పూర్ణ హృదయముతో యెహోవా యందు నమ్మకముంచుము, నీ ప్రవర్తన అంటియందు ఆయన అధికారమునకు ఒప్పుకొనుము; అప్పుడు ఆయన నీ త్రోవలను సరాళము చేయును." (సామెతలు 3:5,6)

నీవు చేయు ప్రతీ కార్యములోను మొదటిగా యేసును ముందుంచుము. ఒకవేళ ఏదైనా నీ జీవితములో (సిగ్గుపడుకార్యము ఏదైనా ఉన్నా యెడల) ఆ చెబ్బ పరిస్థితిని మాని వేసుకొనుము లేని యెడల, అది నిన్ను దేవుని వద్ద నుండి దూరపర్చును. నీ కొరకు దేవుని చిత్తము లేక దేవుని పథకము పని చేయనిము. నీ ఆత్మలో నీవు నమ్మియున్నావు, ఇపుడు నీ అనుదిన జీవితములో ఆయనను నమ్ముము. నీ అవుసరళలు, సమస్యలు తీర్చబడుటకు ఆయనను నమ్ముము. అపుడు ప్రతి విషయమునందును, నీకు సహాయము చేయును.

> "కాగా దేవుడు తన ఐశ్వర్యము చొప్పున క్రీస్తు యేసునందు మహిమలో మీ ప్రతీ అవసరమును తీర్చును". (ఫిలిప్పీ 4:19)

## దేవుడు మనలను విశ్వాసము చేత జీవించవలెనని అడుగుచున్నాడు.

> "విశ్వాసము నునది నిరీక్షింపబడు వాటి యొక్క నిజ స్వరూపమును, అదృశ్యమైనవి యున్నవనుటకు రుజువునై యున్నది" (హెబ్రీ 11:1)

విశ్వాసము అనగా దేవునిని నమ్ముట, మనము ఏమైతే చూచుచున్నామో, అనుభూతిచెందుచున్నామో అనికాదు గాని ఆయన ఏమి చెప్పియున్నాడో అదే ప్రాముఖ్యము మనము దేవుని యందు విశ్వాసముంచవలెను.

"విశ్వాసము లేకుండ దేవునికి ఇష్టుడైయుండుట అసాధ్యము; దేవుని యొద్దకు వచ్చువాడు ఆయన యున్నాడనియు, తన్ను వెదకువారికి ఫలము దయచేయు వాడనియు నమ్మవలెను గదా. (హెబ్రీ 11:6)

## మనము ఎట్లు విశ్వాసమును పొందుదుము ?

"కాగా వినుట వలన విశ్వాసము కలుగును; వినుట క్రీస్తును గూర్చిన మాట వలన కలుగును". (రోమా 10:17)

(న్యూ అమెరికన్ స్టేన్డర్డ్ వెర్షన్)

మనకు విశ్వాసము దేవుని వాక్యము వలన వచ్చును. కాబట్టి దేవుడు ఆ పనిని చేయునని నమ్మితే దేవుడుచేయును. యేసునకు నీ జీవితమును ఇస్తే, నీవు తిరిగి జన్మించిన్నట్లే, ఆపై నీకు కొంత విశ్వాసము ఉండును.

"కాబట్టి విశ్వాస మూలమున మనము నీతిమంతులముగా తీర్చబడి, మన ప్రభువైన యేసుక్రీస్తు ద్వారా దేవునితో సమాధానము కలిగియుండును; మరియు ఆయన ద్వారా మనము విశ్వాసము వలన ఈ కృపయందు ప్రవేశము గలవారమై అందులో నిలిచియుండి, దేవుని మహిమను గూర్చిన నిరీక్షణను బట్టి అతిశయపడుచున్నాము." (రోమా 5:1,2).

## మన విశ్వాసమును ఇచ్చుట ద్వారా వ్యక్తపర్చగలమా ?

దేవుని పిల్లలకు తరగని మహా ఐశ్వర్యములు ఉన్నవి ఆయనకు కలిగిన సమస్త ఐశ్వర్యములకు మనము వారసులమే (రోమా 8:17) ఆ ఐశ్వర్యము దేవుడు మనతో పంచుకొనుటకు ఆశించుచున్నాడు (రోమా 8:32) ప్రతీ ఒక్కటి మనకు దేవుని వద్దనుండి వచ్చినదే, మరియు ఆయన మనలను వాటిని జాగ్రత్త చూచుకొనుటకు చేసియున్నాడు. మన సమయములు, ఆస్తులు, వరములు మరియు ధనలు - ఆయనకు ఎట్లు ఇచ్చుదుమో - దేవునికి కృతజ్ఞతలు తెలుపును. దేవుడిచ్చిన ప్రతీదానిని ఉపయోగించుటలోను, మరియు పంచుకొనుటలోను మనము ఇచ్చుట నేర్చుకొనుటయే బైబిలు చెప్పునదేమగా.

"కొంచెముగా విత్తువాడు కొంచెముగా పంట కోయును; సమృద్ధిగా విత్తువాడు సమృద్ధిగా పంటకోయును అని యీ విషయమై చెప్పవచ్చును (2 కొరింథీ 9:6)

దేవుడు మనకు ఇచ్చువాని దానికంటే మనము ఆయనకు ఏమియు ఇవ్వలేము (లూకా 6:38)

## నీటి బాప్తిస్మమును గూర్చి ఏమిటి ?

సంఘము మొట్టమొదటి ఆరంభ దినముల నుండి, ప్రజలు విశ్వాసముగా సంపూర్ణముగా నీటిలో ముంచబడు బాప్తిస్మమునే పొందుచూ వచ్చిరి (అపో 2:38,39 చూడుడు). బాప్తిస్యము అనగా "ముంచబడుటలేక నీటిలోనికి దించు" అని అర్ధము. అదేమాట బైబిలు ఉపయోగింపబడినదేమనగా, బట్టను ముంచుట. బట్టను ముంచబడుటకు దానిని నీటిలో నేయవలెను, దాని ప్రభావముతో ఆ బట్ట సంపూర్ణముగా ఒక రంగును ఏర్పాటు చేసికొనును. ఈ విధమైన మార్పు ఆ బట్ట తప్పనిసరిగా ఒక రంగుతో నింపబడును - ఆపై వేరే కలర్‌ను ధరించుకొనును. కాబట్టి అది నీటి బాప్తిస్యము. ఒక వ్యక్తి బాప్తిస్యము పొందియున్నాడంటే ముంచబడినపుడు లేక దించబడినపుడు, ఆ సంపూర్ణమార్పు వచ్చిన్నట్లే ఈ విషయములో దేవుని శక్తి ఆ వ్యక్తి ఏర్పాటు చేసుకొనబడును అంతేగాని ఆ బట్టను (రంగుతో) మార్పు చెందుటకాదు.

అన్నింటికంటే నీటి బాప్తిస్మమును గూర్చి బైబిలులో వ్రాయబడిన ఏమనగా, రోమా 6:1-11. ఈ ప్రాముఖ్యమైన వచనములు చదువుట ద్వారా ఆపై ఒక అభిప్రాయమును ప్రాముఖ్యత దాల్చును. దానిని ఈ విధముగా చూడవచ్చును :-

— అది సమాధి చేయుబడుట సూచించును. ఈ సూచన ప్రభువైన యేసుక్రీస్తు వారమును గూర్చి సంపూర్ణముగా సంబంధించియున్నది. అనగా బాప్తిస్మము పొందిన వ్యక్తి క్రీస్తుతో చనిపోయియున్నాడని అర్ధము (రోమా 6:3)

— అది మన ప్రాచీన జీవితము అంతమైయున్నదని సాక్ష్యమిచ్చుచున్నది. మనము భౌతికపరమైన మరణమును గూర్చి మాట్లాడుటలేదు, అసలు సత్యమేమిటంటే, ఒక వ్యక్తి క్రైస్తవ విశ్వాసియైన తరువాత, ఆ వ్యక్తి సంపూర్ణముగా ఆ ప్రాచీన జీవితమునకు స్వస్తి చెప్పిన్నట్లే (కొలస్సీ 2:11-12)

— అది యేసుక్రీస్తుతో నూతన జీవితమును ప్రారంభించుటకు దోహదపడియున్నదని స్థిరపర్చుచున్నది (గలతీ 2:20 చూడుము).

— అది సజీవుడైన దేవునితో : అనగా తండ్రి, కుమార మరియు పరిశుద్ధాత్మతో మన సహవాసమును స్థాపించబడియున్నదని రుజువు చేయుచున్నది (కొలస్సీ 3:1-4)

— అది మనము యేసుచేసిన సిలువపై మరణమును పునస్కరించుకొని నందున, మనము పాపములు కడుగబడియున్నవి రూఢిపర్చుచున్నది (అపో 22:16)

— అది క్రైస్తవులు ఆరంభమునుండి విశ్వాస జీవితముపై నిలువబడి యున్నారని ఒప్పుకొనుచున్నది (1 కొరింథీ 15:3-7), దీని అర్ధమేమనగా, మనము మన ప్రాచీన జీవితములోగల స్వభావమును విడిచి దేవుని నూతన జీవితములోనికి అడుగుపెట్టిన్నట్లైన్నది (2 కొరింథీ 5:17ను చూడుము)

— అది ప్రభువైన యేసుక్రీస్తు తన్నుతానే ఇచ్చిన ఆజ్ఞ నెరవేర్చుబడుచూ, మనము ఆయన శిష్యులమై ఆయన మాటలను విధేయతతో అంగీకరించుదుమని సూచించుచున్నది (మత్తయి 28-19ను చూడుము)

అసలు సంపూర్ణ నీటి బాప్తిస్మము అయినది, నీ విశ్వాసము యేసుక్రీస్తు నందు ఉంచి, ఆయన నీ కొరకు తండ్రి, కుమార పరిశుద్ధాత్మని నామములో ఏమి చేసియున్నాడో అని నమ్ముటను బట్టి ఆధారపడి యుండను. మీ స్థానిక సంఘములను నీటి బాప్తిస్మమును గూర్చి ఇంకా ఎక్కువ తెలుసుకొనవలెనని అడిగి తెలుసుకొనవలెను. అయితే ఇక్కడ చెప్పిన దాని కంటే, వేర్వేరు నిర్వచనములను కొన్ని సంఘములు వివరించును. గనుక నీవు దేవునితో అడిగి మీ సంఘ నాయకులతో సంభాషించుము.

## ప్రశ్నలు మరియు అంశములు :

1. యెహోను 8:31 - 32 మరియు, కొలస్సీ 3:17ను బట్టి మనము యేసుక్రీస్తు శిష్యులనుగా ఎట్లుండగలము ?

2. మనము నివసించుచున్న జీవిత ప్రకారము, దేవునికి మనము బాధ్యులమా? (మత్తయి 5:16)

3. ఈక్రిందనున్న వచనములు క్రీస్తు యేసు నందు మనకు ఏమి చెప్పుచున్నవి? (2 కొరింథీ 5:17; కొలస్సీ 2:9-10; కొలస్సీ 3:9,10)

4. దేవుని ప్రేమ నుండి ఏదైన మనలను ఎడబాపునా? (రోమా 8:38, 39)

5. మనము దేవుని పిల్లలమని పరిశుద్ధాత్మ ఏ నిశ్చయత కలుగుచేయు చున్నాడు ? (రోమా 8:14-17)

6. ఓ విశ్వాసి ప్రత్యక్ష పర్చుకొనగల రుణము ఏది గొప్పది ? (1 కొరింథి 13:1-3)

7. మీ యొక్క ధైర్యపర్చబడుటకు ఈ వచనములు చదువుము; ఎఫెసీ 2:6-10; (2 పేతురు 1:3)

8. విశ్వాసములో నడుచుట అనగా కళ్ళు మూసుకొని, మనము ఏమైతే అనుభూతి చెందుచున్నామో చేయుచూ మరియు మంచివాటి కొరకు నిరీక్షించుటమో ? (హెబ్రీ 12:2)

9. దేవుని యందు విశ్వాసము ఏమి చేయగలదు (మార్కు 11:22,23)

10. నీటి బాప్తిస్మమును గూర్చి ఈ క్రింది వచనములు ఏమి చెప్పుచున్నవి? (మత్తయి 3:13-17; 1 పేతురు 3:21,22)

## ప్రార్థన :

సర్వశక్తి గలదేవా, యేసు నందు మాకు చేసిన వాటన్నింటి కొరకు మీకు వందనములు. నీ శిష్యునివలే నివసింపవలెనని నాకున్నది. దీనిని చేయుటకు నాకు సహాయమును చేసి నన్ను బలపరచుము. నేను ఎదుర్కొను పరిస్థితులను యేసు ఏమి చేయునో నాకు చూపించుము. నేను చేయు ప్రతీ కార్యములలో ఆయన ముందుంచున్నట్లు సహాయము చేయుము. నీబిడ్డను అగున్నట్లు నాకిచ్చిన విశ్వాసము కొరకు మీకు వందనములు. శక్తివంతముగా అనుదినము నేను విశ్వాసములో ఎదుగునట్లుగా సహాయము చేయుము. ఇంకా చాలా అనేక విషయములు నాకర్థము కావు, కావున నా జీవితమును నీ చేతిలో ఉంచుచున్నాను. ఈ సంగతులు యేసు నామమున అడుగుచున్నాను. ఆమెన్.